క్లుప్తంగా

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



సమ్మయ్యను సన్మానిస్తున్న మానవ వికాస వేదిక తెలంగాణ సంఘం బాధ్యులు

హుజూరాబాద్: హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సమ్మయ్యను శుక్రవారం మానవ వికాస వేదిక తెలంగాణ సంఘం బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను శాలువాతో సత్కరించారు. సంఘం బాధ్యులు రొంటాల బుచ్చయ్య, కొత్తూరి రమేష్, మిడిదొడ్డి రాజు తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిన నాయకులు



నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట: హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి జమ్మికుంట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం భారీగా తరలివెళ్లారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేసే విధంగా యువజన కాంగ్రెస్ ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో అన్నం ప్రవీణ్, ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు రవి, అజయ్, వెంకటేశ్, నాయకులు జావిద్, శివ, సతీష్, సల్మాన్, రాకేశ్, అశ్రఫ్, సురేష్, పవన్, రాజు, రవి, రాజేష్, ఆదర్శ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఫిషరీష్ కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కుమారస్వామి

హుజూరాబాద్: మండలంలోని చెల్పూర్ గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో హుజూరాబాద్ ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా మత్స్య సహకార సంఘాల వైస్ చైర్మన్ పెసరు కుమారస్వామి, జిల్లా డైరెక్టర్, హుజూరాబాద్ ఫిషరీష్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ అధ్యక్షుడు గొడుగు సమ్మయ్యలు ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు వినోద్ కుమార్, డైరెక్టర్లు పిట్టల రోజారాణి, గొడుగు రాజు, తిరుపతి, భాస్కర్, రవిబోర్నపల్లి, జుపాక, జగ్గయ్యపల్లి, ధర్మారం, పాపక్కపల్లి, వావిలాల గ్రామాల మత్స్యశాఖ అధ్యక్షులు గంట శ్రీనివాస్, నీలం రామారావు, నిమ్మల రమేష్, పోలు భిక్షపతి, పంజా రమేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

గండి పూడ్చివేత



గండి పూడ్చివేస్తున్న గ్రామస్తులు

మానకొండూర్: గన్నేరువరం మండలంలోని ఖాసీంపేట డీ 8 కాలువకు ఇటీవల నీరు విడుదల చేయడంతో నీటి ప్రవాహం ఎక్కువై డీ 8 పరిధిలోని సబ్‌మైనర్ ఉపకాలువకు ఇటీవల గండిపడింది. బొజ్జ పర్శురాములు వ్యవసాయ భూమి వద్ద గండిపడగా గ్రామస్తులు శుక్రవారం ట్రాక్టర్‌తో మట్టిని తరలించి గండిని పూడ్చేశారు. కార్యక్రమంలో సింగిరెడ్డి లక్ష్మీకాంతరెడ్డి, సందవేని ఐలయ్య, ముదిగంటి సంతోష్, బొజ్జ సురేష్ కూన అనిల్ ఎల్క అజయ్ గుడికందుల పోచమల్లు, కూన మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

చల్లూరు పీహెచ్‌సీలో నార్మల్ డెలివరీ

వీణవంక: మండలంలోని చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం సాయంత్రం చల్లూరు గ్రామానికి చెందిన ఓ మహిళకు వైద్యులు, సిబ్బంది నార్మల్ డెలివరీ చేశారు. పురిటినొప్పులతో బాధపడుతున్న మహిళ పీహెచ్‌సీలో చేరడంతో డాక్టర్ సుచిత్ర ఆధ్వర్యంలో సుఖప్రసవం చేయగా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. శిశువు 3.1కేజీ ఉందని, తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని వైద్య బృందం తెలిపింది. ఇటీవల పీహెచ్‌సీలో ఒక్క నార్మల్ డెలివరీ చేయలేలేదు. ఇటీవల డాక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సుచిత్ర, ఇతర వైద్య సిబ్బంది ఓ మహిళకు నార్మల్ డెలివరీ చేయడం పట్ల గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో స్టాఫ్‌నర్సులు హరిక, వసంత, హెచ్‌వీ భాగ్య, ఏఎన్‌ఎంలు విజయ, వసంత తదితరులు పాల్గొన్నారు.

మత్స్యగిరీంద్రుడికి నీరా‘జనం’



మత్స్యగిరీంద్రస్వామిని దర్శించుకునేందుకు క్యూలో నిలుచున్న భక్తులు



ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను ఆశీర్వదిస్తున్న అర్చకుడు మురళీధరాచారి

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి ఆలయానికి శుక్రవారం భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి మత్స్యగిరీంద్రుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు శేషం మురళీధరాచార్యులు వేదఆశీర్వచనాలందించగా ఆలయ చైర్మన్ మల్లారెడ్డి ఘనంగా సన్మానించారు. జాతర సందర్భంగా భక్తులు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు చేశారు.



స్వామివారి రథోత్సవంలో చిన్నారుల నృత్యాలు

ఘనంగా శ్రీ విశ్వేశ్వరస్వామి రథోత్సవం

జమ్మికుంట: పట్టణంలోని శ్రీవిశ్వేశ్వరస్వామి ఆలయ (బొమ్మలగుడి) బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీఅన్నపూర్ణ, విశాలక్షి సమేత శ్రీవిశ్వేశ్వరస్వామి చిన్న రథోత్సవం కార్యక్రమం కన్నుల పండుగా జరిగింది. తపస్వీ డాన్స్ అకాడమీ, భవానీ భజన మండలి ఆధ్వర్యంలో కోలాటం, కూచిపూడి, భరత నాట్యంతో ఊరేగింపు నిర్వహించారు. చిన్నారుల వేషధారణ, నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేణుగోపాలశర్మ, అన్నపూర్ణ సేవా సమి తి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూజా సామగ్రికి వేలం

మానకొండూర్: మండలంలోని గట్టుదుద్దెనపల్లి శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో టెంకాయలు, వాహన, స్వామివారి పూజా సామగ్రి విక్రయానికి సీల్డ్ కం బహిరంగ వేలం ఆలయ ఆవరణలోని కాలక్షేప మండపంలో శుక్రవారం ఆలయ ఈవో మారుతి ఆధ్వర్యంలో నిర్వహించారు. వరంగల్‌కు చెందిన పుల్లూరు వినయ్ కుమార్ పూజా సామగ్రి కోసం రూ.15 లక్షలు, పులిహోర ప్రసాదం రూ.లక్షన్నరకు టెండర్ దక్కించుకున్నట్టు ఆలయ ఈవో తెలిపారు. కార్యక్రమంలో ఫౌండరీ ట్రస్టీలు గోపాలరావు, శంకర్ లింగం, ఆలయ ఉద్యోగులు ప్రభాకర్, ఉమేశ్ పూజారులు, గ్రామస్తులు తదితరులున్నారు.



హుజూరాబాద్: మున్సిపల్ పరిధి ఇప్పలనర్సింగాపూర్‌లో ఎస్సారెస్పీ కెనాల్ వంతెనలపై ప్రయాణం అంటేనే వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. వంతెనలకు ఇరువైపులా రక్షణ గోడలు కూలిపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రవీందర్, ఆర్‌అండ్‌బీ డీఈ, హుజూరాబాద్ సెల్ నంబర్: 9440818419

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

హుజూరాబాద్: హైదరాబాద్‌లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన మార్షల్ ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ కరాటే పోటీలలో హుజూరాబాద్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు గ్లోబల్ షాటోకాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్ శుక్రవారం తెలిపారు. కట్టాస్, స్పారింగ్ విభాగాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారని వివరించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్, అంబేడ్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఖాలిద్ హుస్సేన్, జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ యాదిగిరినాయక్ ప్రముఖ వ్యాపారవేత్త మహ్మద్ సలీం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, గొస్కుల మధు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మహ్మద్ తౌఫిక్ అభినందనలు తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రముఖులు

హాకీ టోర్నమెంట్‌కు ఎంపిక

అంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో ఈ నెల 15వ తేదీ నుంచి 28వ తేదీ వరకు జరిగే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్‌కు ములుగు జిల్లాలో సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న హుజూరాబాద్ వాసి మాటూరి రాజేశ్ ఎంపికైనట్టు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎంపిక పట్ల ములుగు జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్ మాలోత్, హుజూరాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాసు, సెక్రటరీ ఉమామహేశ్వర్, తోట రాజేంద్రప్రసాద్, గుడ్డేలుగుల సమ్మయ్య, బండ శ్రీనివాస్, చింత శ్రీనివాస్, భూసారపు శంకర్ శ్రీనివాసు, రవికుమార్, యూసుఫ్ హర్షం వ్యక్తం చేశారు.



మాటూరి రాజేశ్



హుజూరాబాద్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

న్యాయవాదుల నిరసన

హుజూరాబాద్: హైదరాబాద్‌లో మహిళా న్యాయమూర్తిపై ఓ నేరస్తుడు కోర్టులో దాడి చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం హుజూరాబాద్ కోర్టు న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొస్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కరడుగట్టిన నేరస్తుల కేసులు నిత్యం విచారించే జ్యుడీషియల్ అధికారుల భద్రత కోసం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి మట్టెల తిరుపతి, న్యాయవాదులు ముక్కెర రాజు, మంచికట్ల శ్రీనివాస్, భానుకిరణ్, గోపు సమ్మిరెడ్డి, ఆకుల శ్రీనివాస్, కేశబోయిన అశోక్, పిట్టల రాజేశ్, రాజు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ఫ్రెషర్స్ డే

తిమ్మాపూర్: మండలంలోని రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్సెస్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి గంద్ర శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, నిబద్ధత, పట్టుదల, సమయపాలనతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తక్కువ ఖర్చుతో ప్రయోజనకర ఔషధాలను తయారు చేసి దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని తెలిపారు. ఫార్మరంగం మానవ మనుగడ ఉన్నంత వరకు ఉంటుందన్నారు. ఈసందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వాగేశ్వరి కళాశాల సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు వి.వినోద్, సీహెచ్ ప్రకాశ్‌రెడ్డి, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్ రామకృష్ణ, హెచ్‌వోడీ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

నేడు పోస్టర్ ఆవిష్కరణ

తిమ్మాపూర్: ఎల్ఎండీ కాలనీ మృత్యుంజయాలయం ఆవరణలోని గిరిజా గోశాలలో శనివారం మధ్యాహ్నం 12:30 గంటలకు శివరాత్రి, శివకల్యాణ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించనున్నామని ఆలయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చల్ల మోహన్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు తెలిపారు. పురాణం మహేశ్వరశర్మ పోస్టర్ ఆవిష్కరిస్తారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

శుక్రవారం సభ



పోషకాహార ప్రాధాన్యత వివరిస్తున్న వైద్యుడు

శంకరపట్నం: మండలంలోని అంబాల్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం, పోషక విలువలపై వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అరుణ, అంగన్‌వాడీ టీచర్, ఏఎన్‌ఎం, తల్లులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

దళిత విద్యార్థిపై దాడి అమానుషం

జమ్మికుంట: తమిళనాడులో అయ్యాస్వామి అనే దళిత విద్యార్థిపై దాడి చేసి చేతులు నరికేసిన ఘటనను మున్సిపల్ పరిధిలోని ధర్మారంకు చెందిన అంబేడ్కర్ జాతీయ ఫిలాసఫీ అవార్డు గ్రహీత పాత సత్యం, దళిత సంఘం నాయకులు మహేందర్, సమ్మయ్య, రాజరత్నం, పాండు శుక్రవారం ఖండించారు. కళాశాల నుంచి వస్తుండగా అగ్రవర్ణ కులాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు కులం పేరుతో దూషించి చేతులు నరికారని, వారికి ఉరిశిక్ష విధించాలన్నారు. దేశంలో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

ఇల్లందకుంట: తాళం వేసిన ఇంట్లో బంగారం, వెండి, నగదు చోరీ చేసిన ఘటన మండలంలోని సిరిసేడు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రాజకుమార్ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన ఒప్పు రమేశ్ కొన్నేళ్ల క్రితం బతుకుదెరువుకు హైదరాబాద్‌కు వెళ్లాడు. అప్పుడప్పుడు ఊరికి వస్తుంటాడు. ఈ నెల 1న తన భార్యతో కలిసి హాస్టల్‌లో ఉంటున్న కుమారుడిని చూసి గ్రామానికి వచ్చి వెళ్లారు. ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని రమేశ్‌కు శుక్రవారం ఉదయం పక్కింటి వాళ్లు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. రమేశ్ వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లిచూడగా బీరువా, ట్రంకు పెట్టెలోని తులం బంగారం, 5 తులాల వెండి, రూ.50 వేలు చోరీ చేసినట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదుతో శుక్రవారం కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.



మానకొండూరులో కొవ్వొత్తుల ప్రదర్శన



గోపాల్‌రావుపేటలో విద్యార్థుల మానవహారం

కొవ్వొత్తులతో నివాళి

మానకొండూర్: మండల కేంద్రంలో పుల్వామా అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. మానకొండూర్ యూత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన అనంతరం నివాళి అర్పించారు. అమరులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో నేచర్‌యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు పుల్వామా ఘటనలో అమరులైన సైనికులకు శుక్రవారం నివాళి అర్పించారు. బస్టాండు సమీపంలోని జాతీయ జెండా వద్ద మానవహారంగా ఏర్పడి అమరులకు జోహార్లు తెలిపారు. కార్యక్రమంలో కాసారపు పర్శరామ్, శ్రీకాంత్‌గౌడ్, గడ్డం రత్నాకర్, మహేశ్, నేరెళ్ల అజయ్, రఘువీర్, మహిపాల్‌రెడ్డి, కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిజిగిరిషరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



జమ్మికుంట: దర్గాలో ప్రార్థనలు చేస్తున్న మతపెద్దలు, ముస్లింలు

జమ్మికుంట: మండలంలోని బిజిగిరిషరీఫ్ గ్రామంలోని జామే మసీద్, హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ రహమతుల్లాహ్‌అలై దర్గాలో ముస్లింల పవిత్ర మాసం షాబన్ సందర్భంగా ముస్లింలు భక్తి పారవశ్యంతో షెబే బరాత్ వేడుకలు గురవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పవిత్ర ఖురాన్ పఠించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు అంకుషావలి, దర్గా కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ కరీం, కార్యనిర్వాహక అధ్యక్షుడు మహ్మద్ తౌఫిక్ హుస్సేన్, జమాల్ అశ్రఫ్, నమిముద్దీన్, గౌసుద్దీన్, ఇమ్రాన్ హుస్సేన్ పాల్గొన్నారు.

హుజూరాబాద్: మండలంలోని కందుగుల గ్రామంలో నూరె జామే మసీద్ ఈద్గా ఖబ్రస్తాన్ మేనేజ్‌మెంట్ కమిటీ నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం హుజూరాబాద్ డివిజన్ మసీద్ ఈద్గా ఖబ్రస్తాన్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా నూరుల్లా, గౌరవ అధ్యక్షుడిగా సయ్యద్ యాకూబ్ అలీ, ఉపాధ్యక్షుడిగా యూసుఫ్, జనరల్ సెక్రెటరీగా షాహిద్, జాయింట్ సెక్రెటరీగా సర్వర్, జాయింట్ సెక్రెటరీగా రఫీ, ఉపకార్యదర్శిగా అన్వర్, కోశాధికారిగా యాకూబ్ పాషా, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

చెక్‌పోస్టు ఏర్పాటు

వీణవంక: మండలంలోని చల్లూరు గ్రామ శివారులోని మానేరువాగులో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ పాయింట్‌ను ప్రత్యేక బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఇసుక స్టాక్ యార్డులోని నిల్వలను పరిశీలించి రాయల్టీ ఇన్‌స్పెక్టర్ నమోదు చేసిన ఇసుక రవాణా వివరాల రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మైనింగ్‌శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాఘవరెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. పోలీస్, రెవెన్యూ, మైన్స్, రవాణా ఉద్యోగులతో ఏర్పాటు చేసిన బృందం తనిఖీలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకటేశ్వర్ రావు, తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ కిశోర్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కరీంనగర్: మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ముకుందలాల్ మిత్రాభవన్‌లో జరిగిన తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల వేతనాల నుంచి ఈఎస్ఐ కట్ చేస్తున్న కార్మికులకు మాత్రం వైద్య సాయం అందడం లేదని, తక్షణమే ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. కార్మికులకు లేబర్ కోడ్‌లు చేయడం వల్ల కార్మిక వర్గానికి నష్టం జరుగుతోందని అన్నారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికులకు వేతనాలు పెంచడంలో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. యూనియన్ సీనియర్ నాయకుడు అంజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర నర్సింహులు, గుర్రం అశోక్, పాలడుగు సుధాకర్, శ్రవణ్, ఉప్పలయ్య, రాజనర్సు, ముక్కెర బుజ్జమ్మ, వెంకటస్వామి, యాదమ్మ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

‘నిరుద్యోగులను మోసం చేసింది’

చిగురుమామిడి: రాష్ట్రంలోని నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా నిరుద్యోగులకు రూ.నాలుగు వేల పెన్షన్ ఇవ్వడంలేదని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు ఆరోపించారు. మండల కేంద్రంలో శుక్రవారం పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం నిర్వహించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరోద్యుగులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బీజేపీ పక్షాన టీచర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొంరయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. సన్నాహక సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్‌కుమార్, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జిల్లా నాయకులు చెప్యాల మురళిమనోహర్, గునుకుల మధుసూదన్‌రెడ్డి, బుద్దార్థి మహేందర్, అచ్చ రవీందర్, గర్థాసు సతీశ్, కంది శంకర్, గందె చిరంజీవి, శ్రీనివాస్, రాజేందర్ పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బోయినపల్లి ప్రవీణ్‌రావు

నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతివ్వాలి

రామడుగు: మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకటరాంరెడ్డి ప్రచారం నిర్వహించారు. నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై అవగాహన ఉన్న నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. వెంట నాయకులు లక్ష్మణ్, తడగొండ అంజలిహనుమంతు, సత్యరాజ్‌వర్మ, బుక్కశెట్టి నర్సయ్య, కట్ల శంకర్, పోచమల్లు, శంకరయ్య, విష్ణు తదితరులున్నారు.



ప్రచారం చేస్తున్న సత్యప్రసన్న